# 354.

1. క్రైస్తవ జీవితం - సౌభాగ్య జీవితం
ప్రభు పిల్లలకు - ఎంతో ఆనందం (2)
కష్టములు వచ్చిన - నష్టములు వచ్చిన
యేసు ప్రభువే నా సహకారి (2) ॥క్రైస్తవ॥

2. ఈ లోకఘనత - నన్ను విడిచినన్
లోకస్తులెల్లరు - నన్ను విడిచినన్
నా సహోదరులు - నన్ను విడిచినన్
యోసేపు దేవుడే - నా సహకారి ॥క్రైస్తవ॥

3. అంధకారంబు భువి - నావరించిన
రాజులు ఘనులు - శత్రువులైనను
అగ్నిగుండములో - సింహపు బోనులో
దానియేల్ దేవుడే - నా సహకారి ॥క్రైస్తవ॥

4. నా మంచి కాపరి - శ్రేష్ఠ స్నేహితుడు
శాశ్వత రాజు - నా సహాయకుడు
భారం నాకెందుకు - వ్యాకులమెందుకు
ప్రభు ప్రజలతో - నేకీర్తించెదను ॥క్రైస్తవ॥

5. బూరశబ్దంబు - మ్రోగెడివేళ
శ్రమలొందిన నా - ప్రభునిచూచెదన్
ఏనాడు ఎపుడో - నీవు వచ్చెదవో
ఆనాటి వరకు - నే కనిపెట్టెదన్ ॥క్రైస్తవ॥